ప్రజాజ్యోతి

# వరంగల్


ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 22-11-2025 పేజీలు : 12

వరంగల్, నవంబర్ 21 :

పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పల్లెల్లో హడావుడి మొదలైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల సందడికి మరోవైపు అధికార యంత్రాంగం ఏర్పాట్ల వైపు దృష్టి పెట్టింది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేపట్టి అదే ఊపులో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి అదే క్రమంలో పరిషత్, బల్దియా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాను సవరించే పనిలో పడింది. గురువారం జిల్లాలో పంచాయతీరాజ్ సిబ్బంది జాబితా సవరణ కసరత్తు మొదలుపెట్టింది. 21న దరఖాస్తులు, అభ్యంతరాలు పరిష్కరించి 23వ తేదీన తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలను గ్రామపంచాయతీల వారిగా ప్రదర్శించనున్నారు. జిల్లాలో ఇప్పటికే అధికార యంత్రాంగం స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేయడమే కాకుండా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రోజే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు ఎన్నికలకు బ్రేక్ వేసినది తెలిసిందే.

# పల్లె ఓటరు జాబితాకు కసరత్తు






## జిల్లాలో 3.53 లక్షల మంది ఓటర్లు

జిల్లాలోని ప్రతి మండలంలో మహిళలు ఓట్లు అధికంగా ఉండడంతో స్థానిక ఎన్నికల్లో గెలుపు, ఓటములపై మహిళా ఓటింగ్ ప్రభావం చూపనున్నట్లు భావిస్తున్నారు. జిల్లా యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు, అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచారు. జిల్లాలో 260 గ్రామపంచాయతీలు, 2268 వార్డు సభ్యులు ఉండగా 1734 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు/దామెర, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):

నిరుపేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారు ఎల్లప్పుడూ ప్రభుత్వం నుంచి అండదండలు పొందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మరియు దామెర మండలాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు ?67,07,072 విలువైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, అలాగే 21 మంది లబ్ధిదారులకు 6,44,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, 5 మందికి 2,50,000 విలువైన ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయబడ్డాయి.





4

## కష్ట పడిన ప్రతీ ఒక్కరికి అవార్డు అంకితం అధికారుల భాగస్వామ్యంతోనే సాధ్యం

మంచి పనులతో భవిష్యత్ తరాలకు లబ్ది :

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# మండల స్థాయి చెకుముకి పోటీలో ప్రతిభ కనబరిచిన శివనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**వరంగల్ తూర్పు నవంబర్ 21ప్రజాజ్యోతి :** పాఠశాల విద్యాశాఖ వరంగల్ జిల్లా, జనవిజ్ఞాన వేదిక వారి సౌజన్యంతో నిర్వహించిన ఖిలా వరంగల్ మండల స్థాయి సైన్స్ చెకుముకి పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల శివనగర్ కు చెందిన కే. ప్రకాష్, ఎస్. గణేష్ అనే విద్యార్థులు మండల స్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర స్వామి, ఉపాధ్యాయ బృందము విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు నరేంద్ర స్వామి మాట్లాడుతూ సైన్స్ అనేది మన నిజజీవితంలో భాగమని సైన్స్ ద్వారా మనం ఎన్నో ప్రయోగాలు చేసి మన దైనందిన జీవితంలో ఎన్నో రకాల లాభాలు పొందవచ్చు అని తెలియజేసారు. కాబట్టి విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ




ఏర్పరచుకొని రాణించాలని సూచించారు.

## ప్రపంచ మత్స్యా కార్మిక దినోత్సవంన11వ వార్షి కోత్సవంను ఘనంగా నిర్వహించారు

**పాలకుర్తి నవంబర్ 21/ ప్రజా జ్యోతి/** ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం 11వ వార్షికోత్సవంన మండల అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్చార్జీ చిక్కుడు రాములు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రపంచ మత్స్య పారిశ్రామిక కార్మిక దినోత్సవ సందర్భంగా 11వ ముదిరాజ్ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షులు నీరటి చంద్రయ్య ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ లు తరాల చంద్రబాబు ముదిరాజ్,నీరటి సోమన్న ముదిరాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఈర్ల రాజు ముదిరాజ్ ముదిరాజ్ నాయకులు మామిండ్ల



సోమన్నట%మీ%ఊ ముదిరాజ్, శోభన్,వల్మీడీ సొసైటీ అధ్యక్షులు మోకాటి కుమార్, చిక్కుడు పెద్ద రాములు, ఎల్లబోయిన సొంమల్లు, జీడి నరేందర్, జీడి నిరంజన్,జోడు సంతోష్, యాట అశోక్, దొంతరబోయిన సతీష్, జీడి సోమేశ్వర్, యాట కొమురయ్య ముదిరాజ్ కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలన తీప్పి కొట్టాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**

**పాలకుర్తి నవంబరు 21/ ప్రజా జ్యోతి/** కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ డిమాం డ్లతో తహసిల్దార్ ఎం శ్రీధర్ కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక, కర్షక మైత్రితో కేంద్రం లోని బిజెపి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఓడించాల్సిన అవసరం ఉందని,కేంద్ర ప్రభుత్వం 2021 సంవత్సరంలో రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ ఉత్పత్తులను ప్రోసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన హామీలను నెరవేర్చా లని కోరారు. రైతుల పండించి న ధాన్యముకు కనీస మద్దతు ధరల చట్టం సి 2050 కొనుగోలుకు గ్యారెంటీ చేస్తూ చేయాలన్నారు. ధాన్యం సేకరణ పై తేమ పరిమితిని 17% నుండి 25 శాతానికి పెంచాలని,రైతులు వేసవి



కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలన్నారు. భారతదేశంలో సాధారణ పంటల సమయంలో పంట ధరలను తగ్గించే అన్ని వ్యవసాయ పంటల దిగు మతులను నిషేధించాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూసేకరణ బాధితులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్లు పరిహారం చెల్లించాలన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, ప్రజా సంఘాల నాయకులు ముస్కు ఇంద్రారెడ్డి, కావుడగాని మల్లేష్, బచ్చు శ్రీలత, కే పద్మ, కే బాబు, మల్పరాజు నరేష్, కడారి పెద్దయాకయ్య, ఒగ్గుల లక్ష్మణ్, బగ్గుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహా స్వామి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం

**లింగాల గణపురం, నవంబర్, 21 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుందారం గ్రామంలో బిట్ల బాబు ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ ఈనెల 21 నుండి 23 వరకు జరిగే విగ్రహా ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభించారు ఈ సందర్భంగా పురోహితులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ విశ్వక్సేన ఆరాధన చస్తి వాక్యము స్వస్తి తోరణం యాగశాల ప్రదేశం కర్మాంగ త్రవణం



గారతోర గజ కుంభ ఆరాధన ఇతిహాస పురాణాలు మూలమంత్ర పారాయణాలు స్వామివారిని జలాధివాసం పంచగవ్యాలతో చేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో పురోహితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు

**- విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహణ**




**వాజేడు, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర శిక్షణ, జన విజ్ఞాన వేదిక లు సంయుక్తంగా మండల స్థాయి 2025 వ సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలను శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.అక్షిత, సిహెచ్ మహేష్ లు ప్రథమ స్థానం పొందగా, డి.రాణ ప్రతాప్, పి.దుర్గాశ్రీ లు ద్వితీయ స్థానం పొందారు. ఆశ్రమ పాఠశాలల విభాగంలో ఎ.హెచ్.ఎస్ పేరూరు విద్యార్థులు పి.ఉదయ కుమార్, జె.సాత్విక్ లు ప్రథమ స్థానం పొందగా, ఎ.జి.హెచ్.ఎస్ విద్యార్థినిలు టి.జ్యోశ్నవి, కె.తన్మయ శ్రీ ద్వితీయ స్థానం పొందారు. విజేతలై జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు లు ప్రశంసా పత్రాలను అందజేసి జిల్లా స్థాయిలో రాణించాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, నిత్యం శాస్త్రీయ విజ్ఞానాన్ని అధ్యయనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.వేణుగోపాల్, మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల, ఆశ్రమ పాఠశాలల గైడ్ టీచర్లు చల్లగురుగుల మల్లయ్య, బుచ్చిబాబు, పవన్, ఎస్.ఓ.సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు విద్యార్థుల ఎంపిక



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 21):** మండలంలోని మొట్లపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు-2025 టాలెంట్పరీక్షకుఎంపికయ్యారనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖఅధికారిలింగాల కుమారస్వామి తెలిపారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో 8, 9,10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో మొట్లపల్లి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ,స్టేయిన్స్ దినకరన్, సాయి చరణ్, జశ్వంత్ ఎంపిక అయ్యారని వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ప్రాధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ప్రథమ స్థానంలో రాణించడం అభినందనీయమని ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడానికి శాయ శక్తుల కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు,అనంతరం ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ స్వరూప, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహస్వామి,సంపత్ కుమార్,వీరయ్య,ఉమారాణి, గ్లోరీరాణి,కె రవీందర్,ఎన్ రవీందర్,శోభారాణి శకుంతల,కవిత, సందీప్ వసంత ,అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**- జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులివ్వాలి**

**- వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి**

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ. దయాసాగర్**



**వరంగల్ సిటీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువుపొడగించడంతో గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్త్ కార్డులు ఉన్నాయని, వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇతర ఏ ఆసుపత్రులోనూ వీటితో చికిత్సను అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తున్నదన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిందని, వేలాది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, సధిరం కుమార్, కుంటమల్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కబడ్డీ జూనియర్ సీనియర్ బాలికల సెలెక్షన్స్



**సంగెం,నవంబర్21(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా జూనియర్ బాలికల కబడ్డీ,సీనియర్ మహిళా కబడ్డీ సెలెక్షన్స్ వరంగల్లోని ఓ సిటీ స్టేడియం యందు శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది.ఈ సెలక్షన్స్ లో ఎంపిక కాబడిన జూనియర్ బాలికలను డిసెంబర్ 2,3,4 తేదీలలో నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్లో నిర్వహించే రాష్ట్రస్థాయికి,సీనియర్ మహిళలను11 12 13 14 తేదిలో కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పంపబడునని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అబ్దుల్లా ఖాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి,తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు%d%వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్,డివైఎస్ఓ అనీల్,వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు,నారాయణ,ట్రేజరర్ ముఖర్జీ,జాయింట్ సెక్రటరీ అక్తర్,ఆర్గనైసింగ్ సెక్రటరీ నాగెల్లి రవీందర్,సంగెం జోన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఎలియా,నల్లబెల్లి మండలజనరల్ సెక్రటరీ సాంబయ్య,రేఫారి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి టౌన్ ఫీడర్, బ్రేకర్ లు ప్రారంభం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 21):** టి జి ఎన్పిడిఏల్ సి ఎం డి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాలతో మండలం లోని వేములపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వేములపల్లి టౌన్ ఫీడర్ కు కొత్తగా బ్రేకర్ ను కూడా ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా ఆపరేషన్ డిఇ పాపిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములపల్లికి టౌన్ ఫీడర్ రావడం సంతోషకరమన్నారు. అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యుత్ సమస్య త్వరగా పరిష్కారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం అర్ టి డిఇ సదానందం, ఏ డి ఈ ప్రశాంత్ రెడ్డి, సబ్ ఇంజనీర్ మహేష్, ఏ డి ఈ శ్రీనివాస్ చిట్యాల, ఏ ఈ వెంకట సంజయ్ మొగుళ్ళపల్లి ఓ, ఎం స్టాఫ్ అందరు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కేవలం బీజేపీ పార్టీతోనే సాధ్యం

**-బీజేపీ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్**



**గీసుగొండ,నవంబర్21(ప్రజాజ్యోతి):** రాబోయేస్థానిక సంస్థల (సర్పంచ్)ఎన్నికలు గ్రామాల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఎన్నికలని,ఓటు వేయడం అంటే కేవలం ఒక నాయకుడిని ఎన్నుకోవడం కాదు మన గ్రామం వచ్చే సంవత్సరాల్లో 5 సంవత్సరాల్లో ఏ దిశగా అభివృద్ధి చెందాలో నిర్ణయించే బాధ్యత అని గీసుగొండ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కొంగర రవి కుమార్ అన్నారు.గతంలో బీఆరెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టించి,అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టింది.నేటికీ ఎన్ని గ్రామాల్లో బిల్లులు సమస్యగా నిలిచాయో అందరికీ తెలుసని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగించే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోందని అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలు అవుతుందని,మనకు ఇచ్చిన హామీలు ఏం చేసారో ఒక్కసారి ఆలోచించండి అని అన్నారు.గ్రామాల్లో చిన్న పెద్ద అభివృద్ధి పనులన్నీ కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం ఇచ్చే నిధుల పైనే ఆధారపడి ఉన్నాయి.రోడ్లు,వీధి దీపాలు,తాగునీరు,పారిశుధ్యం,డ్రైనేజి,ఉపాధి హామీ 100 రోజుల పనీ,రేషన్ బియ్యం,లాంటి అనేక అభివృద్ధి పథకాల అమలు ప్రతి పని కేంద్ర నిధులతోనే సాధ్యమవుతుందని తెలిపారు.అందుకే ఈసారి గ్రామాల్లో అభివృద్ధి వేగం పెరిగి నిధులు గ్రామాలకి రావాలని అన్నారు.మన గీసుగొండ మండలంలోని ప్రతి ఊరు,ప్రతి గల్లీ అభివృద్ధి చెందాలని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం పంపించే ప్రతి రూపాయి కాంగ్రెస్ నాయకుల ఖజానాలో పడి దుర్వినియోగం కాకుండా గ్రామ ప్రజలకు ఉపయోగపడాలని,అంటే ఒక్కటే మార్గం బీజేపీని గెలిపించడం అని తెలిపారు.మీ ఒక్కో ఓటుకి గ్రామ భవిష్యత్తును మార్చగల శక్తి ఉందని,దాన్ని సరైన దిశగా ఉపయోగించాలని,మన గ్రామాలు ముందుకు సాగాలంటే,పారదర్శక పాలన రావాలంటే,అభివృద్ధి నిరంతరం సాగాలంటే బీజేపీకి ఓటేయడం మాత్రమే సరైన నిర్ణయమని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు కాకుండా మరో పార్టీ అభ్యర్థికి ఓటేస్తే,గతంలో బీఆరెస్ ప్రభుత్వం కాలంలో గ్రామాలు అనుభవించిన కష్టాలు,నష్టాలు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పక పునరావృతమవుతాయని,అందుకే ప్రజలందరూ ఆలోచించి,గ్రామ అభివృద్ధి కోసం బిజేపీకి ఓటేయాలని కోరారు.

## మేడారం పనుల నాణ్యతపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**- ఎన్ హెచ్ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం ప్రసిద్ధ మేడారం జాతరలో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ళ భద్రయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..ప్రతి జాతరకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న అభివృద్ధి పనులలో నాణ్యత లేకపోవడం వలన మళ్లీ జాతర వచ్చేవరకు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు కనిపిస్తోందని అన్నారు.గత పది జాతరల సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టిన నిధులపై పూర్తిస్థాయి విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేడారంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు జరగాలని అన్నారు. మేడారం అభివృద్ధి పనులలో నాణ్యత లేకుండా నాసిరకం పనులు చేస్తూ కొంతమంది జేబులు నింపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి అభివృద్ధి పని నాణ్యతను ధ్రువీకరించే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు. ప్రతి జాతరను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అభివృద్ధి పేరిట నిధులు మంజూరు చేస్తే ఆ నిధులను సక్రమంగా ఉపయోగించడం లేదనే వాస్తవ విషయాన్ని అధికారులు గమనించాలని కోరారు.ఈ విషయంలో గత పది జాతరల లెక్కలు తీయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఎల్గూర్ స్టేషన్ బీఆరెస్ పార్టీకి షాక్..100మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆరెస్ పార్టీ మాజీ సర్పంచవార్డుసభ్యులు%డ%గ్రామ పార్టీ అధ్యక్షుడు**

**-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**సంగెం,నవంబర్21(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎల్గూర్ స్టేషన్ గ్రామానికి చెందిన బీఆరెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ బొంద్య,తాజా మాజీ సర్పంచ్ గుగులోత్ మోహన్,వార్డు సభ్యులు గుగులోత్ నరేందర్,గుగులోత్ విజయ,రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ గుగులోత్ సక్రు,నాయకులువెంకటేశ్వర్లు,రవీందర్‌కుమార్,ప్రవీణ్‌కుమార్,వెంకన్న,విజయ్‌కుమార్,వీరన్న,బీమన్న,సాయిరాజ్,చందులాల్,రెడ్డి,రాములు,చంద్రు,అజ్మీంరాజేందర్,నవీన్,శ్రీకాంత్,రాజేందర్,సుగుణ,బద్రి,బానోత్ బద్రి,సక్రి,కొమిటి,భూపాల్ రెడ్డి,తదితర నాయకులు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు చోల్లేటి మాదవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,ఏఎంసి మార్కెట్ డైరెక్టర్ బధావత్ నర్సింహనాయక్,కుంటపల్లిమాజీసర్పర్ వెంకటయ్య,నాయకులు పెంతల ప్రతాప్ రెడ్డి,జున్న యాకయ్య,భూక్య రమేష్,గుగులోత్ వెంకన్న,వాణ్కుడోత్ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ఓబుల్ కేశవాపూర్ జెడ్పిఎస్ఎస్ ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**జనగామ జిల్లా ఎన్ఏఎస్ -2024 ఫౌండేషన్ లెవెల్ లో జాతీయస్థాయిలో 16వ స్థానం రావడం సంతోషకరం**

**అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి : పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ శుక్రవారం జనగామ మండలంలోని ఓబుల్ కేశవాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశమును సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఎన్ ఏ ఎస్ - 2024 ఫౌండేషన్ లెవెల్ లో జాతీయస్థాయిలో 16వ స్థానం రావడం చాలా సంతోషకరమన్నారు. అందుకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందమును ప్రశంసించారు. అదే స్ఫూర్తితో ఫిబ్రవరి 2026 లో జరిగే ఎఫ్ ఎల్ ఎన్ సర్వేలో కూడా మంచి స్థాయిని కనబరిచి దేశానికి ఆదర్శంగా నిలపాలన్నారు. అందుకు అనుగుణమైన బోధన అభ్యసన ప్రణాళికలు ఉపాధ్యాయులంతా పాఠ్య బోధనలో ఉపయోగిస్తూ విద్యార్థులను మంచి స్థాయికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి శంకర్ రెడ్డి. వివిధ కాంప్లెక్స్



పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి. మండలంలోని అన్ని పాఠశాల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు, సిఆర్ పి లు పరశు రామన్, సంతోష్, రవి, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# కష్ట పడిన ప్రతీ ఒక్కరికి అవార్డు అంకితం అధికారుల భాగస్వామ్యం తోనే సాధ్యం

**మంచి పనులతో భవిష్యత్ తరాలకు లబ్ది : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** జల సంజయ్ జన భగీదారి1.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయిలో జిల్లాకి అవార్డు వచ్చిన సందర్భంగా క్షేత్ర స్థాయిలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులకు శుక్రవారం కలెక్టర్ అవార్డు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమిష్టి గా కృషి చేస్తేనే కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పలు అంశాల్లో జిల్లాకి అవార్డులు వచ్చాయన్నారు. మున్ముందు కూడా జిల్లాను అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలబెట్టేందుకు ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అందరం భాగస్వామ్యం కావాలన్నారు. జల సంచాయి జన బాగిదారి 2.0 లో జిల్లాకి ఇంకా మంచి ఉన్నత ర్యాంక్ వచ్చేందుకు ఇప్పటి నుండి ఒక పక్క కార్యాచరణతో ముందుకు పోవాలన్నారు. మనం చేసే ప్రతీ పనికి సంబందించిన లబ్ది భవిష్యత్ తరాలకు తప్పకుండా అందుతుందన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో లకు, కలెక్టరెట్ ఏవో, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులకు, వారి మండల, గ్రామ సిబ్బందికి కలెక్టర్ సర్టిఫికెట్ లు, మెమంటో లను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిఆర్డీఓ వసంత, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీఓ, పంచాయతీ సెక్రటరీ లు, అంగన్వాడీ టీచర్ లు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహిత మహిళకు సహాయం అందజేత

**వరంగల్ సిటీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి):** చిన్న వయసులోనే తల్లిని కోల్పోయి, తండ్రికి ఆరోగ్య సమస్యలు, మరో వైపు పేదరికంలో జీవనం సాగిస్తుంది నగరంలోని ఈ ఎస్ ఆర్ ఆర్ తోటకు చెందిన సిరిపురం ధనలక్ష్మి. ఈ నేపథ్యంలో పలువురి దాతల సహాయంతో ఇటీవల వివాహం చేసుకుంది. తన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సనాతన హిందూ సేవా సమితి సభ్యులు సహాయం అందజేశారు. గురువారం ధనలక్ష్మీ కి స్టీల్ వంట పాత్రలు, ఇత్తడి మంగళహారతి సెట్, ఇంట్లోకి కావాల్సిన ఇతర వస్తువులు అందజేశారు. వితమ 132వ సేవా కార్యక్రమాన్ని సేవాసమితి బాధ్యతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, సలహాదారు అంచూరి వేణు గోపాల్, గ్రూప్ సభ్యులు బడుగు రాము, బైరిశెట్టి కార్తీక్, గట్టు సునీల్, పడకంటి రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం**

**ఏటూర్ నాగారం నవంబర్ 21 ప్రజా జ్యోతి :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ చిటమట రఘు జెండావిష్కరించడం జరిగింది . అనంతరం ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిరాజులందరూ స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు.చిటమట రఘు మాట్లాడుతూమొట్టమొదటిసారిగా ముదిరాజుల మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21/ 2014 నాడు ఆవిర్భవించిన సంఘమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ ముదిరాజులను బీసీడీ నుండి బీసీ ఏ కు మార్చాలి.మత్స్యకారులకు 3000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి. 75% సబ్సిడీతో వివిధ పథకాలకు అందించాలి జీవో నెంబర్ 4 ద్వారా ముదిరాజ్ అనే పదాన్ని మత్స్యకారులుగా మార్చి 58 సంవత్సరాలుగా ముదిరాజులు పడుతున్న ఇబ్బందులను తొలగించుట4జీవో ఎంఎస్ నెంబర్ 98 తేదీ 22 /01/1964( రిక్రూట్మెంట్ )జీవోఎంఎస్ నెంబర్ 74 జీవో ఎంఎస్ నెంబర్ 4 జిఓ ఎంఎస్ నెంబర్ 6 జీవన ప్రకారం చెరువు కుంటలపై మత్స్య సంపదపై తెలుగు ముతరాసి ముదిరాజ్ బెస్త గంగపుత్ర మరియు గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుచున్నాము.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు జనాభా దామస ప్రకారం బీసీలకు కల్పించాలి ముదిరాజ్ లకు స్థానిక ఎలక్షన్లో జనాభా ప్రాతిపదకన రిజర్వేషన్లు కల్పించాలిఏజెన్సీ లో వృత్తిపరంగా చాపలు పట్టుకోననీ, పెంచుకునే హక్కు గోదావరిపై గుంటలపై మత్స్యకారులకు కల్పించాలి.చాప పిల్లలను పంపిణీ చేసే విధానాన్ని రద్దు చేసి నేరుగా మత్స్య సొసైటీలకు చాపలు తెచ్చుకునే విధంగా ఆర్థికంగా సహాయం అందించాలి.ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నకిరబోయిన రమేష్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చింతకింది రాజు,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాడిచర్ల సాంబయ్య.బాస శరత్ ముదిరాజ్, గికురు లింగయ్య ముదిరాజ్, గికురు అనిల్ ముదిరాజ్,గాడిచర్ల సత్యం ముదిరాజ్, గికురు లక్ష్మీనారాయణ ముదిరాజ్, కంకణాల రఘు ముదిరాజ్, నిరటి విజేందర్ అనిల్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.



# దుగ్గొండిలో ముదిరాజ్ మహాసభ జెండా పండుగ

## మత్స్యకారుల నష్టాలకు ఆర్థిక సాయం ఇవ్వాలంటూ ఎమ్మార్వోకు వినతిపత్రం

**దుగ్గొండి/ నవంబర్ 21( ప్రజా జ్యోతి ):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో దుగ్గొండి మండల కేంద్రంలో శుక్రవారం జెండా పండుగ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు డా. బండ ప్రకాశ్ ముదిరాజ్ ఆదేశాలతో, జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ముదిరాజ్ సమన్వయంతో గిర్నిబాయి నుండి దుగ్గొండి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఇటీవలి మెంతో తుఫాను, వర్షాల ప్రభావంతో మండలంలోని చెరువులు పొంగిపొర్లడంతో గత సంవత్సరం ఈ సంవత్సరం చెరువుల్లో వదిలిన చేపలు మత్తడి ద్వారా నష్టపోయాయని నిర్వాహకులు తెలిపారు. ముదిరాజ్ మత్స్యకారులు భారీగా నష్టపోయిన నేపథ్యంలో ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అవసరమని కోరుతూ, దుగ్గొండి ఎమ్మార్వోకు మహాసభ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, ఎన్ఆర్ఐ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజకుమార్



ముదిరాజు హాజరయ్యారు. ప్రభావిత మత్స్యకారుల నష్టాలకు నిష్పక్షపాత అంచనా వేసి, వెంటనే ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం, మండల అధ్యక్షుడు పల్లె రమేష్, ఉపాధ్యక్షుడు ముత్యాల స్వామి, జిల్లా నాయకులు గిన్నె భాస్కర్, నేదురు రాజేందర్, వరంగంటి తిరుపతి, దండు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల విజ్ఞప్తికి వెంటనే స్పందన

## నీటిని విడుదల చేసిన అధికారులు

**నల్లబెల్లి/ నవంబర్ 21( ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం మూడు చెక్కల పల్లె, ములుగు మండలం మాన్సింగ్ తండా ప్రాంతాల్లో యాసంగి పంటలకు నీటి కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 100 ఎకరాల్లో ఉన్న పంటలు ఎండిపోతుండటంతో రైతులు వెంటనే నీరు అందించాలని దేవాదుల ప్రాజెక్టు అధికారులకు వినతి తెలిపారు. రైతుల అభ్యర్థనపై దేవాదుల ప్రాజెక్టు విభాగం వెంటనే స్పందించింది. డీఈ యశ్వంత్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు సిబ్బంది మాన్సింగ్ తండా సమీపంలోని ప్యాకేజ్%-%5 లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టం (జేసీడీఆర్ ఎల్ఎస్) లోని రెండవ నెంబర్ డెలివరీ సిస్టం ద్వారా నీటిని విడుదల చేశారు. నీరు పొలాలకు చేరడంతో రెండు గ్రామాల వ్యవసాయ భూములకు మళ్లీ చైతన్యం వచ్చింది. ఎండిపోతున్న పంటలు కాపాడబడతాయన్న నమ్మకంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ వినతికి వెంటనే స్పందించిన అధికారులు, ఇరిగేషన్ సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# సరస్వతి అంత్య పుష్కరాలు వైభవం గా నిర్వహించాలి

## భక్తులసౌకర్యాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి-సరస్వతి పుష్కర ఘాట్ ను సందర్శించిన కలెక్టర్

## అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**కాళేశ్వరం, నవంబర్ 21.(ప్రజాజ్యోతి,** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో సరస్వతి అంత్య పుష్కరాలు అత్యంత వైభవం గా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వచ్చే సంవత్సరం మే నెలలో జరిగేనసరస్వతి అంత్యపుష్కరాల పైశుక్రవారం కాళేశ్వరం లోని ఈఓ కార్యాలయంలో కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక తదితర అంశాలపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఆర్ అండ్ బి, పంచాయతి, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్, విద్యుత్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై అధికారులకు కలెక్టర్ రాహుల్ శర్మ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న సరస్వతి అంత్యపుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై ముందస్తుగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై స్పష్టమైన ప్రణాళికలు, అంచనా నివేదికలు, మార్పులు,చేర్పుల వివరాలను తయారు చేసి త్వరితగతిన సమర్పించాలని సూచించారు. ఈ సంవత్సరం మే 15 నుండి 26 వ తేదీ వరకు జరిగిన సరస్వతి పుష్కరాలను వైభవంగా నిర్వహించామని అదే తరహాలోనే సరస్వతి అంత్య పుష్కరాలను సమర్థవంతంగా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించాలని తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తాత్కాలిక సౌకర్యాల ఏర్పాటు, వసతి, వైద్య సదుపాయాలు తదితర అంశాలను శాఖల వారిగా సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



కాళేశ్వరంలో శాశ్వత హెలిపాడ్ నిర్మాణం చేపట్టాలని స్పష్టంచేశారు. పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు బట్టలు మార్చుకునే గదులను, ఏర్పాటు చేయాలని, నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల వద్ద పూర్తిస్థాయిలో సిసి రోడ్డు నిర్మాణం జరపాలని, పిండ ప్రధానం షెడ్డును త్వరగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. మరుగుదొడ్ల నుంచి వచ్చే మురుగునీరును తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సరస్వతి ఘాటును జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కళ్యాణ కట్ట భవనం నిర్మాణంలో జాప్యం జరుగుతోందని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సరస్వతి మాత విగ్రహం పై కప్పు, ప్లాట్ ఫామ్ పనులను డిసెంబర్ వరకు పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, దేవాలయ ఈఓ మహేష్, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్యుత్శాఖ డీఈ పాపిరెడ్డి, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున్ రెడ్డి, తహసీల్దార్ రామారావు,ఇరిగేషన్ డీఈ ప్రకాష్, దేవాదాయ శాఖ ఏఈ అశోక్ కుమార్,సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

## - వాడ బలిజ సంఘం జెండా ఎగరవేసిన రాష్ట్ర అధ్యక్షులు దామోదర్

**వెంకటాపురం,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం మొరవానిగూడెం గ్రామంలో వాడబలిజ సేవా సంఘం జెండా ఆవిష్కరించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్. అనంతరం మొర్రవానిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అబ్బాయిగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో బీసీ నినాదం మొదలైంది కనుక ఉద్యమం ఉవ్వెత్తున చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ప్రభుత్వాలు బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించి న్యాయం చేస్తామని చెప్పినప్పటికీ,ఈ ప్రాంతంలో వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్ ఉండడం వలన 42% కాదు కదా 100% రిజర్వేషన్లు ఇచ్చినప్పటికి ఈ ప్రాంతంలో మాకు అన్యాయం జరుగుతుందని అన్నారు. బిసి కులాలందరూ కలిసికట్టుగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని,లేనియెడల బీసీలను అణగదొక్కే ప్రయత్నం ప్రభుత్వాలు,పాలకులు చేస్తున్నారని తెలిపారు. సాంప్రదాయ మత్స్యకారులమైన వాడ బలిజలకు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చెరువులు,కుంటలు,ప్రాజెక్టులలో వేసే చాప పిల్లలపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వాడబలిజ కులస్తులు ఈ ప్రాంతానికి వలస వచ్చిన వారు కాదని,ఈ ప్రాంతంలో పుట్టి ఈ ప్రాంతంలో పెరిగి వందలాది సంవత్సరాలుగా తాత ముత్తాతల కాలం నుండి ఉన్నామని అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్ రాక ముందు నుంచి మేము ఇక్కడే పుట్టి ఇక్కడే ఉన్నామని,ఇప్పుడు కొన్ని చట్టాల వలన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలియజేశారు. మనమంతా కలిసికట్టుగా ఉన్నట్లయితే ప్రభుత్వాలు,పాలకులు దిగివచ్చి మనకు హక్కులు కల్పించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు,వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ,సీనియర్ నాయకులు అల్లి సూరిబాబు,తోట నాగేశ్వరరావు,బద్రిఆదినారాయణ,ఉపసర్పంచ్ప్రశాంత్,కోటేశ్వరరావు,బొల్లె చంటి,రమేష్,దేవుడు,తదితరులు పాల్గొన్నారు.



# చెకుముకి సైన్స్ టెస్ట్ లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

**తరిగొప్పుల నవంబర్ 21 ప్రజాజ్యోతి:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి 2025 చెకుముకి సైన్స్ పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్మెట్ట స్కూల్ కంప్లెక్స్ హెడ్మాస్టర్ నీలం వేణు, నర్మెట్ట మండల చెకుముకి కన్వీనర్ అంజనేయులు, జిల్లా అబ్జర్వర్ సత్యం మరియు మండలం లోని తొమ్మిది పాఠశాలకు చెందిన సైన్స్ టీచర్స్ హాజరయ్యారు. ఈ పరీక్షల్లో సెయింట్ ఆన్స్ స్కూల్, మరియపురం విద్యార్థులు ముక్కెర శివతేజ (10వ తరగతి), ముడికే రిషిక్ (9వ తరగతి), తాటి యోగవెంకటేశ్వర్ (8వ



తరగతి) అత్యుత్తమ ప్రదర్శనతో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయంతో ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్కు ఎంపిక కావడం పాఠశాల గర్వించే విషయమని యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులకు అధ్యాపకులు అభినందనలు తెలుపుతూ జిల్లా స్థాయిలో మరింత ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సామెల్ గణేష్ పలు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొంతా తుఫాన్ తో నష్టపోయిన మత్స్యకారులకుప్రభుత్వము నష్టపరిహారం అందించాలి

**-తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందించిన మత్స్యకారులు-ముద్రబోయిన వెంకటేశ్వర్లు మండల ముదిరాజుల సంఘం అధ్యక్షులు**



**రాయపర్తి నవంబర్ 21 ప్రజా జ్యోతిః** రాయపర్తి మండలంలో తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మండలంలో వివిధ గ్రామాలలో చెరువులు కూడా తెగిపోయాయి. దీనితో మత్స్యకారులు చెరువులలో పోసుకున్న చేపలన్ని కొట్టుకుపోయాయి. దీంతో మత్స్యకారుల ఆదాయ వనరు దెబ్బతిన్నది. రెక్కాడితే గాని డొక్కాడని మత్యకారులు జీవనాధారం పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కు మచ్చ కారుల మండల అధ్యక్షులు ముద్దిరబోయిన వెంకటేశ్వర్లు మండల మత్స్యకారులతో కలిసి వినతి పత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ఆదేశాల మేరకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. అందించిన వారిలో రమేష్ ,శ్రీనివాస్ ,యాకయ్య, సుధాకర్ ,ఉప్పలయ్య, లక్ష్మీనారాయణ,

# మొక్కజొన్న ఆర్గనైజర్లతో వ్యవసాయ శాఖ అధికారులు సమావేశం



**వెంకటాపురం నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** మొక్కజొన్న విత్తనోత్పత్తికి సంబంధిత కంపెనీ ప్రతినిధులు,ఆర్గనైజర్లతో వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి వి సురేష్ కుమార్ మాట్లాడుతూ..ఆర్గనైజర్లు తప్పనిసరిగా రైతులతో అగ్రిమెంట్లు చేసుకోవాలని,మొక్కజొన్నకి సంబంధించిన ఎరువులు పురుగుమందులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు అమ్మ రాదని సూచించారు.అగ్రిమెంట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు..సహాయ వ్యవసాయ సంచాలకులు జే.అవినాష్ వర్మ మాట్లాడుతూ..ఆర్గనైజర్లు సంబంధిత పంట పొలాల జిపిఎస్ చేసే సమయంలో రైతుల వద్ద నుండి అంగీకారం,సంతకం తీసుకోవాలని,ఆర్గనైజర్ల నుండి కొనుగోలు చేసే ఎరువులు,పురుగు మందులకు రైతులు బిల్లులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..మొక్కజొన్న విత్తనోత్పత్తికి సంబంధించి కంపెనీవారీగా ఏ ఊరిలో ఎంతమంది రైతులు ఎన్ని ఎకరాల్లో విత్తన ఉత్పత్తి చేస్తున్నారు సంబంధిత వివరాలు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్గనైజర్లు నరసింహామూర్తి,ప్రసాద్ ,నాగరాజు,రాంబాబు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు "విద్యాభారతి హైస్కూల్"..విద్యార్థుల ఎంపిక

**-విద్యార్థులను అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్డైరెక్టర్లు ఉపాధ్యాయులు**



**సంగెం,నవంబర్21(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో సంగెం మండల కేంద్రంలో ఉన్న విద్యాభారతి హైస్కూల్ కీ చెందిన విద్యార్థినివిద్యార్థులు ఇ.వర్షిత్(పదవతరగతి),పి.శ్రీశ్లోక(9వ తరగతి),జి.చెర్రీ(8వ తరగతి),ప్రైవేట్ పాఠశాలల కేటగిరీలో మొదటి స్థానాన్ని పొంది 28న జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినివిద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ పోషాల మధు,డైరెక్టర్లు మినుముల రాజు,మైధంశెట్టి చంద్రావు,ఉపాధ్యాయులుశ్రీనివాస్, సురేష్, ఉష,భావన,హారిక,సంధ్య,అనిత,మౌనిక,ఊహ,రాధిక,దివ్య,తదితరులు అభినందించారు.

# వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం




**ఏటూరు నాగారం నవంబర్ 21ప్రజా జ్యోతి :** వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఏజన్సీ గ్రామీణ ప్రాంతాల్లో సాగుతున్నాయి.ఇందిరమ్మ ఇండ్ల ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలు మేరకు.పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు పడటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, గంపల శివ కుమార్,స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిత్యం మురికి నీటి ప్రవాహం

**- రాకపోకలకు సాధించలేని పరిస్థితి**

**- దుర్గంధంతో అనారోగ్యాల బారిన ప్రజలు**

**- సమస్యను పట్టించుకోని సంబంధిత అధికారులు**





**వెంకటాపురం,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న సిసి రోడ్డుపై మురుగు సమస్య తీవ్రమవుతోంది.నిత్యం వృధా నీరు సీసీ రోడ్డు మీదుగా ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది.పగలు దుర్వాసన రాత్రిపూట దోమల బెడదతో చుట్టుపక్కల ప్రజలు ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది.రకరకాల వ్యాధుల బారిన పడుతున్నామని రోడ్డుకు ఇరువైపులా నివసిస్తున్న కుటుంబాలకు సంబంధించిన స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డుపై ఎల్లప్పుడూ మురికి నీళ్లు నిండుకొనిఅత్యంతప్రమాదకరంగాఉండడంతోపాదచారులు,వాహనదారులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై ములుగు జిల్లా వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామాల అభివృద్ధిలో భాగంగా సీసీరోడ్లు,డ్రైనేజీలు నిర్మాణాలు చేస్తున్నప్పటికీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.మండల పరిషత్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఈ రోడ్డుపై నడిచే ప్రజలు పడుతున్న నరకయాతన మండల అభివృద్ధి అధికారికి,మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీకి,రాజకీయ నాయకులకు,ఎందుకు కనిపించడం లేదని మండిపడ్డారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు దరఖాస్తు రూపంలో విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించి ప్రజలు సుఖంగా రాకపోకలు సాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.నెలలు,సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్య తొందరగా పరిష్కారం కానట్లయితే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# బాధిత కుటుంబాల పరామర్శ



**వాజేడు, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):** గత సంవత్సరంలో మావోయిస్టుల చేతులో హత్యకు గురైన ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు గ్రామానికి చెందిన ఉయిక రమేష్, ఉయిక అర్జున్ కుటుంబాలను సంవత్సరకాలం నిండిన సందర్భంగా పంచాయతీరాజ్,శిశు,సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మంత్రి సోదరుడు,టాస్%ఢ%ఉల్లాస్ ములుగు జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష్ణబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాధిత కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 25 లక్షల చొప్పున నష్టపరిహారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా త్వరలోనే కారుణ్య నియామకాల్లో బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ యాదవ్, అంగాల నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో వలసవాద లంబాడీల అక్రమ నిర్మాణాలను తొలగించాలి

## ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి

**ఏటూరునాగారం నవంబర్ 21 ప్రజా జ్యోతి :** మేడారంలో వలసవాద లంబాడీల అక్రమ నిర్మాణాలను తొలగించాలినీ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోపుల రవి డిమాండ్ చేశారు. శుక్రవారం ఐటీడీఏ కేంద్రంగా ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి.గణేష్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశంలో కొప్పుల రవి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ సమ్మక్క-సారాలమ్మ ఆదివాసీల పవిత్ర గద్ద మేడారంలోకి వలసవాదా లంబాడీలు అక్రమంగా 20 సంవత్సరాల క్రితం ఒక్క కుటుంబం వచ్చినప్పటినుండి నేటికి లంబాడీల వలసలు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయని స్థానిక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారియొక్క భూములను బ్లాక్ మెయిల్ చేస్తూ లాక్కుంటూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నరాని ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వలసలను అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు ఉండటం లంబాడీలు అలుసుగా తీసుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక తహశీల్దార్ స్పందించి ఆయొక్క నిర్మాణాలను తొలగించక పోతే ఆదివాసీ సంఘాలు(జాక్)ఆదివాసీ విద్యార్థి సంఘం నుండి ఆగ్రహ జ్వాలలు వస్తాయని గతంలో 2017 డిసెంబర్17 నాడు ఎం జరిగిందో మళ్ళీ అదెజరగక తప్పదని లంబాడీలను మేడారం గ్రామం నుండి తొలగించటానికి స్థానిక యువత సంసిద్ధంగా ఉండలని 1976 నుండి బీసీ లు అయిన లంబాడీలు అక్రమంగా మేము గిరిజనులమని చెప్పుకుంటూ 50 సంవత్సరాలుగా అసలైన ఆదివాసీ గిరిజనల రిజర్వేషన్లు దోసుకుంటు విద్య,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ రంగాలలో



దొబ్బుతున్నారని ఇదేవిదంగా ఆదివాసీల పవిత్ర గద్ద మేడారం కూడా మాదే అనేవిదంగా వల్ల యొక్క వలసలను చాపకింద నీరులగా లంబాడీ నాయకులు పెంచుతున్నారని ఇలాగే కొనసాగితే ఇంకో 10 సంవత్సరాలలో మేడారంలో కయేర్ బీఅరే అనేపరిస్థితి ఉంటుందని చివరికి మేడారం సమ్మక్క సారాలమ్మ మాదే అంటూ ఇది సేవాలాల్ గద్ద అనే పరిస్థితి దాపురించక తప్పదని ఇప్పుడే మేడారం నుండి లంబాడీలను తొలగించుకున్నప్పుదే మేడారం సమ్మక్క సారాలమ్మ సంస్కృతి సంప్రదాయం ఆచార వ్యవహారాలు కపడుకున్నోలం అవుతామని మేడారం నుండి లంబాడీలను తరిమికొట్టాడానికి ఆదివాసీ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల. రవి పత్రిక ముకంగా అన్నారు.ఈకార్యక్రమంలోఅలం.స్వామి.మోకాళ్ళ.వెంకటేష్.వెంకటేష్ లు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కి ఎంపికైన గురుకుల విద్యార్థులు

-వైస్ ప్రిన్సిపాల్ కే.లీల

**రాయపర్తి నవంబర్ 21 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్ల రాయపర్తి మండలంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల రాయపర్తి విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాలలో బి. సాత్విక బి%శదీ%, కె.మనస్వినిబి%శ్రీశదీ%, హనీ బి%ఎశ్రీశ్రీదీ% మండల స్థాయిలో మొదట స్థానంలో నిలిచి తమ ప్రతిభ కనబరచి, జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు.. అందుకు గాను కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. లీలా , జేవీపీ ఏ. జ్యోతి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేస్తూ, ఇంకా ఇలాంటి ఎన్నో విజయాలు



సాధించాలని ఆకాంక్షించారు..

# ముదిరాజ్ మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ ముదిరాజ్



**చిట్యాల ( ప్రజా జ్యోతి )నవంబర్ 21:** ఆర్థిక సామాజిక రాజకీయంగా ఎంతో వెనుకబడిన ముదిరాజ్ మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకునే చర్యలు చేపట్టాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ ముదిరాజ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ కార్యక్రమాన్ని మచ్చ సొసైటీ అధ్యక్షులు సంకెళ్ల చంద్రయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ముదిరాజ్ జెండాను చంద్రయ్య ఆవిష్కరించిన అనంతరం రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులకు అనాదిగా అన్యాయమే జరుగుతుందన్నారు ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదునే సొసైటీలకు సకాలంలో అందించాలని రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజులకు బిసి ఏ గ్రూపు కలగానే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముదిరాజులకు అందడం లేదన్నారు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించవలసి ఉండగా కేవలం 50 కోట్లు మాత్రమే కేటాయించడంతో ఎలాంటి సమస్య తీరడం లేదన్నారు ముదిరాజులంతా చేపలు పట్టి జీవించే వృత్తిలోనే కొనసాగుతున్నందున నిర్దిష్టమైన పథకాలను ప్రవేశపెట్టి ముదిరాజులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు 50 సంవత్సరాలు దాటిన ప్రతి మత్స్యకారుడికి పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రమేష్ ముదిరాజ్ కోరారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుకసదయ్య మండల నాయకులు గుండా రవీందర్ గుండా స్వామి సదా శ్రీనివాస్ గుండా సురేష్ పిట్టల నాగరాజు అనిల్ గుండా ఓదెలు గుండా సంతోష్ అల్లం సదయ్య సారంగపాణి జెట్టి రాజయ్య అశోక్ గోల్కొండ శ్రీనివాస్ మొగిలి రాజు గుండ మల్లయ్య జెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ కౌశ్య విగ్రహానికి పిఓ సహకరించాలి

## అఖిలపక్ష నేతలు డిమాండ్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అతి వేగంతో లారీ ఢీకొనడంతో విగ్రహం పూర్తిగా ధ్వంసం అయిందనీ అఖిలపక్ష బృందం పర్యటించి ఏదైతే విగ్రహం ధ్వంసమైందో దానిని పరిగణలోకి తీసుకొని టీజీ ఎండిసి పిఓ కౌశ్య విగ్రహానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇసుక లారీల వల్లనే ఈ విగ్రహం ధ్వంసమైందని ఇస్తారీతిన లారీ డ్రైవర్లు వ్యవహరించడం వల్ల ఈ యొక్క మహనీయుని విగ్రహం పూర్తిగా ధ్వంసం కావడం దురదృష్టకరమని దీని పై పిఓ స్పందించి కౌశ్య విగ్రహానికి సహకరించాలని మహాదేవపూర్ అఖిలపక్ష బృందం బీసీ సంఘాలు, మైనార్టీ సంఘం, ఎస్సి సంఘాలు పిఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నేతలు సముద్రాల తిరుపతి, గడ్డం స్వామి, మైనార్టీ నాయకులు ఎండి ఉస్మాన్ ఖాన్, దళిత సంఘం నాయకులు బెల్లంపల్లి సురేష్, నల్లబూగ ధర్మయ్య, బుర్రి శివరాజు,జనగాం పోచం, మోతె సాంబయ్య, చింతకుంట్ల సదానందం , ఆత్మూరి సారయ్య, అంబాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

**రాయపర్తి నవంబర్ 21 ప్రజా జ్యోతి:**రాయపర్తి మండలంలోని వివిధ



గ్రామాలలో11వ ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడినాయి.,ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్ని జెండాను ఆవిష్కరించి, ఘనంగా వేడుకలను నిర్వహించిన..ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకన్న. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేపట్టి వాళ్ళ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం నాయకులు రమేష్ శ్రీనివాస్ సుధాకర్ యాకయ్య ఉప్పలయ్య లక్ష్మీనారాయణ వెంకన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**వాజేడు, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల



పరిధిలోగల పేరూరు గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీ ప్రజలు గత పది సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి 64 వేల రూపాయలతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ విద్యుత్ లైన్ ను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్కే కాజావలి, కాకర్లపూడి కళ్యాణ్, నల్లగాసి రమేష్ యాదవ్, గొడ్డే సాయిబాబు, కుర్సం కృష్ణమూర్తి, బొల్లె వెంకన్న, ఆత్మకూరి ప్రవీణ్, అరికిళ్ల రఘుపతి, అరకిళ్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సమిష్టి బాధ్యత

**- జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష**

**- రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డైరెక్టర్ డాక్టర్. రవీంద్ర నాయక్**

**వరంగల్ సిటీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి):** వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సిబ్బంది సమిష్టి బాధ్యత అని రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్. రవీంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. రవీంద్ర నాయక్ పర్యవేక్షించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు , ప్రోగ్రాం అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల వివరాల యొక్క ఘనాంకాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రజల అవసరాల కొరకు ప్రభుత్వము ఏర్పాటు చేసినవి అందులో పని చేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రజలకు అందించవలసిన సేవలను సమయ పాలన పాటించి ఎలాంటి అంతరాయం కలగకుండా సేవలందించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారులు ప్రతి మెడికల్ ఇన్స్టిట్యూట్ ను క్రమము తప్పకుండా పర్యవేక్షణలు చేస్తూ ఫలితాలు రాబట్టడానికి సిబ్బందిని ప్రోత్సహించాలని కోరినారు. వర్షాల వల్ల అంటు వ్యాధులు రాకుండా తీసుకున్న జాగ్రత్తలు సంతృప్తికరంగా ఉన్నాయని అయినా మలేరియా డెంగ్యూ కేసులు విజృంభించకుండా చూడాలని ఆదేశించినారు. సంక్రమిత అసంక్రమిత వ్యాధుల



పైన నిరంతరము సర్వేల ద్వారా తెలుసుకొని పరీక్షలు, చికిత్సలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలలో గర్భిణీ స్త్రీల నమోదు, వ్యాధి నిరోధక టీకాల పట్టికలో సూచించిన విధంగా అవసరమున్న ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపినారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ సెక్షన్లు జరగకుండా గర్భిణీ స్త్రీలకు వారి సంబంధిత కుటుంబ పెద్దలకు అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి వ్యక్తి వారి ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ మోహన్ సింగ్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ రాజ్, డాక్టర్ రాకేష్, పల్లె దవాఖాన వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**వాజేడు, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు గ్రామపంచాయతీ పరిధిలోగల పేరూరు, చిన్న గొల్లగూడెం, రాంపురం గ్రామాలలోని వాడబలిజలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఆయా గ్రామాలలోని వాడబలిజ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ శుక్రవారం ఘనంగా మత్స్యకారుల సంఘం జెండాను ఆవిష్కరించారు. మత్స్యకారుల సంఘం జెండాను ఆవిష్కరించిన అనంతరం మత్స్యకారుల సంఘం మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం నవంబరు 21న ప్రపంచవ్యాప్తంగా



జరుపబడుతోందని, మత్స్యకారులకు గుర్తింపును అందించడంకోసం మత్స్యకార సంఘాలు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తాయని, మత్స్య సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కడలే ఆధారంగా, తీరమే ఆవాసంగా బ్రతుకు పోరు సాగిస్తున్న మత్స్యకారులందరికి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కుంట నరసింహారావు, డి.సంతోష్, నరేష్, మహేష్, శ్రీధర్, చంటి, మత్స్యకారుల సంఘం నాయకులు, సంఘం గ్రామ అధ్యక్షులు, మత్స్యకారులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి

**ప్రజా జ్యోతి జఫర్ గడ్నవంబర్ 21:** జఫర్ గఢ్ మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు-2025 జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో "మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కార్యక్రమం స్థానిక జెడ్పిహెచ్ఎస్.జఫర్ ఘడ్ పాఠశాలలో ఈరోజు 21 నవంబర్ 2025 శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీమతి %+%.పద్మ గారు,జడ్.పి.హెచ్.ఎస్ హిమ్మత్ నగర్ హెచ్ఎం మంగు జయప్రకాష్ హాజరై విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకొని,చక్కని క్రమ శిక్షణతో మూఢ నమ్మకాలను తరిమి కొడుతూ సమాజానికి,దేశానికి మూఢనమ్మకాలు లేని నూతన సమాజాన్ని నిర్మించడంలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సైన్స్ సత్యాన్ని గ్రహించి నిత్య జీవితానికి అన్వయించుకుని శాస్త్రీయమైన ఆలోచనలతో ప్రతి ఒక్కరం ఉంటూ ప్రగతిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ చిదురాల నాగరాజు సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్, మండల జేవివి బాధ్యులు డి.శ్రవణ్




కుమార్, బహుమతుల దాత హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ బాధ్యుడు పల్లె రాజిరెడ్డి పాల్గొన్నారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో నాన్ రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమంగా జడ్పీహెచ్ఎస్ తమ్మడపల్లి (జి) పాఠశాల విద్యార్థులు జి. శ్రీజ,జి.సంజయ్ కుమార్, జి.సుశాంత్ అదేవిధంగా రెసిడెన్షియల్ విభాగంలో %+బాౕ=జు+ూ (+%) వెలుగు స్కూల్ జఫర్గఢ్ నుండి ఏ.శ్రావ్య, ఏం.వర్షిని మరియు %దీ%.నికిత మండల ప్రథమంగా విజేతలుగా నిలిచారు...వీరికి అభినందనలు తెలియజేస్తూ సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందజేయనైనది. ఈనెల 28న జనగామ జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కు హాజరు కావాలని తెలియజేయనైనది. టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్స్ మరియు విజ్ఞాన పుస్తకాలను బహుమతులుగా అందజేయనైనది. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి,వాణి,వెంకటేశ్వర్ రెడ్డి,కవిత, వెంకటస్వామి,శ్రీధర్, సరోజ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారులు ఏకంకండి


**చెన్నారావుపేటలో ఘనంగా జాతీయ మత్స్యశాఖ దినోత్సవం**

**ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన ముదిరాజ్ మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు**



**చెన్నారావుపేట నవంబర్ 21( ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట మండలంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు హంస విజయరామరాజు ఆధ్వర్యంలో సంఘం నాయకులు శుక్రవారం ఉదయం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ముదిరాజ్ సంఘ నాయకులు సమావేశం కాగా సంఘం అధ్యక్షులు హంస విజయరామరాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం విజయరామరాజు మాట్లాడుతూ... మత్స్యకారులు ముదిరాజులు ఐక్యమత్యంతో ఉండి హక్కుల సాధనకై పోరాడాలి మత్స్యకారుల సంక్షేమ మత్స్య పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నుండి వచ్చే రాయితిలు, రిజర్వేషన్లు అమలు అయ్యేలా పోరాడాలని మత్స్యకారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చింతకాయల నరేందర్, వరంగంటి సంతోష్, హంస మహేందర్, హంస నరేష్, జెట్టబోయిన వీరభద్రయ్య, హంస సాంబయ్య, లక్కరాజు, ముత్యం రాజు, అల్లాడి వీరస్వామి, లక్క ఇంద్రయ్య, పిట్టల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'మెడికవర్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**వరంగల్ సిటీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి):** మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నగరంలోని హనుమకొండ లో గల పోలీస్ హెడ్క్వార్టర్స్లో శుక్రవారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. సిపితో పాటు డిప్యూటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్ సాకవర్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవడం, జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాలకు అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సేవలు, నిర్ధారణ పరీక్షలను అందించిన మెడికవర్ హాస్పిటల్స్కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మెడికవర్ వైద్య బృందాన్ని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ వైద్య శిబిరంలో మెడికవర్ హాస్పిటల్కు చెందిన ప్రముఖ వైద్యులు సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ మొదాని, డాక్టర్ షఫీ, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్ జోగు, న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ప్రియాంక, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ గిరీశ్ లోయా, ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ రత్న కార్తిక్ రెడ్డి, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు, సీనియర్ గైనకలజిస్ట్ డాక్టర్ కస్తూరి ప్రభీల మరియు డాక్టర్ అమతుల్ హఫ్సా పాల్గొన్నారు. శిబిరంలో భాగంగా పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు 2డి ఎకో, ఈసీజీ, బ్లడ్ షుగర్ చెక్, బ్లడ్ ప్రెషర్ చెక్,సిబిపి, లివర్ ఫంక్షన్ టెస్ట్, బీఎండీ టెస్ట్లు, అలాగే మహిళల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి పలు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది ఇట్టి వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ సన్మథ కుబేర్, ఏజీఎం హరినాథ్ పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌లో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

## రైతులతో సందర్శన జిల్లా కలెక్టర్ ముచ్చట్లు






**ఎల్కతుర్తి నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**
పత్తి రైతులకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కాటన్ మిల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం కేంద్రాన్ని పరిశీలించి అక్కడికి హాజరైన రైతులతో కలెక్టర్ సౌహార్దంగా ముచ్చటించారు.
రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పత్తి మీద పెట్టుబడి లాభం వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు ఎం ఎస్ పి ప్రయోజనాలను తేమ శాతం ప్రామాణికాలు వంటి అంశాలపై రైతులకు వివరించారు రైతులు దూరప్రాంతాలకు పత్తి తరలించాల్సిన అవసరం లేకుండా ఇంద్రానగర్ కాటన్ మిల్లుల్లో ఏర్పాటుచేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని అని సూచించారు. అలాగే రైతులు లాభాల్లో నిలబడేందుకు పత్తి నాణ్యత తేమ నియంత్రణ వంటి అంశాలపై కూడా అధికారులు అవగాహన కల్పించారు. జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు సీసీఐ అధికారులు స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు బాబురావు, బండి సుధాకర్, ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్,రావుల రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, కదారి సురేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి నిర్వాహకులు, రైస్ మిల్లర్లు నియమ నిబంధనలు పాటించాలి,ఎమ్మెల్యే



**శాయంపేట నవంబర్ 21 (ప్రజాజ్యోతి :**
ఐకెపి నిర్వాహకులు రైస్ మిల్లర్లు నియమ నిబంధనలు పాటించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని నేరేడుపల్లి, ప్రగతి సింగారం, వసంతపూర్, కొప్పుల, గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్ల కొనుగోలు నిర్వాహకులు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రైతులు వడ్లను 17 తేమశాతం ఉండేలా తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు తీసుకొచ్చిన వడ్ల కాంట అయిన వెంటనే రసీదు తీసుకొని వెళ్లిపోవాలన్నారు. వడ్ల బాధ్యత ఐకెపి నిర్వాహలకే ఉంటుందన్నారు. రైస్ మిల్లర్లు కిలో రెండు కిలోలు కట్ చేసిన సెంటర్ నిర్వహణ బాధ్యత అన్నారు. రైస్ మిల్లర్ల పై రైతులు ఫిర్యాదు చేస్తే మాత్రం రైస్ మిల్లును సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ఆత్మకూరు/దామెర, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):**
నిరుపేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారు ఎల్లప్పుడూ ప్రభుత్వం నుంచి అండదండలు పొందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మరియు దామెర మండలాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు ?67,07,072 విలువైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, అలాగే 21 మంది లబ్ధిదారులకు ?6,44,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, 5 మందికి ?2,50,000 విలువైన ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రతీ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా లబ్ధిదారులకు అందలేదని, అయితే ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక పెండింగ్‌లో ఉన్నవన్నీ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి అర్హుడికి సేవలు అందించేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇక ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేస్తామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలు వెల్లడించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500కు గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు ?500 బోనస్ పథకాలను వివరించారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పరకాల నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**



పరకాల మండలం నాగారం గ్రామంలో నాగశ్రీ గ్రామ మహిళ సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఏపిఎం మహేందర్ అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి జగదీశ్వర్ రెడ్డి ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోదా రామకృష్ణ నాగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటూ పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తున్నదని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కారు ముందుకు సాగుతున్నదని వారన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కొనుగోలు నిర్వాహకుల కు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కాటంరాజు పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ దాసరి బిక్షపతి బొమ్మ కంటి రుద్రమదేవి చంద్రమౌళి పరకాల మాజీ కౌన్సిలర్స్ ఏకు రాజు నల్లెల్ల అనిల్ మార్క రఘుపతి గౌడ్ సీసీ కేదారి సిఏలు శారద శంకర్ విజయ మహిళా సమైక్య సంఘాల సభ్యులు రైతులు హమాలి సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదారులతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలి : ఏసిపి సతీష్ బాబు



**శాయంపేట నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**
పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించి పోలీసులపై నమ్మకాన్ని కలిగించాలని పరకాల ఏసీపీ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడానికి వచ్చినటువంటి ఏసీపీకి శాయంపేట సిఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఏసిపి మొక్కలను నాటారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించి పోలీసులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమార్ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మణ్,రవీందర్, సతీష్,శ్రీనివాస్, ప్రసాద్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం దరఖాస్తులను
# నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

**రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి**

**కలెక్టరేట్ లో అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల సమాచార అధికారులతో సమీక్ష**




**హనుమకొండ నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబు దారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సమాచార హక్కు చట్టం, అప్పీళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర సమాచార కమిషనర్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు తమ తమ శాఖల పరిధిలో సమాచార హక్కు చట్టం కింద దాఖలైన వాటి సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, ఇంకా పరిష్కరించాల్సిన వాటి గురించి రాష్ట్ర సమాచార కమిషనర్ కు వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలను ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార కమిషన్ ప్రజలలో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలు తమకు సమాచారం కావాలని ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సమాచార అధికారులు దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. చట్టం ప్రకారం సమాచారం కోరిన దరఖాస్తుదారుకు నిర్ణీత గడువులోగా సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డి ఆర్ ఓ గణేష్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ పథకాలలో జవాబు దారితనం, పారదర్శకతను అమలు చేసే పవిత్ర బాధ్యత సమాచార హక్కు చట్టానికి ఉందని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు కావడం ద్వారానే ప్రభుత్వ పథకాలు ప్రజలకు సద్వినియోగం అవుతాయని అన్నారు. ఈ క్రమంలో సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రకారం రాష్ట్రంలోని జిల్లాలను వర్గీకరించి సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిష్కారానికి సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మే 2024 నుండి ఇప్పటివరకు సుమారుగా 5 వేల దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. సమాచారం ఆలస్యం చేయడం అంటే న్యాయం జరగక పోవడమేనని అన్నారు. సమాచార కమిషనర్ల బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రంలోని 17 జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించినట్లు చెప్పారు. 13 ప్రభుత్వ శాఖలకు సంబంధించి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించా మన్నారు. హనుమకొండ జిల్లాలో 340 సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 46 దరఖాస్తులను ఇప్పటికిప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మిగతా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు . రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మార్చి నాటికి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరిస్తా మన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సమాచార కమిషన్ 17 జిల్లాల్లో పర్యటించిందని, ఆ జిల్లాలలో సమాచార దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించామని అన్నారు. మిగతా జిల్లాల్లోనూ సాధ్యమైనంత తొందరగా దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు చెప్పారు.

# హసన్‌పర్తి టీ.జి.ఆర్.ఎస్ (బాలికలు)లో
# మండల స్థాయి చెకుముకి సైన్స్ వేడుకలు




**హసన్‌పర్తి,నవంబర్-21(ప్రజాజ్యోతి):**
జన విజ్ఞాన వేదిక%-%తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష హన్మకొండ జిల్లా జేవివి పర్యవేక్షణలో హసన్‌పర్తి టీ.జి.ఆర్.ఎస్ బాలికల పాఠశాలలో ఘనంగా జరిగింది. 70 పాఠశాలల నుండి వచ్చిన 150 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు పాల్గొనడం ప్రత్యేకత.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ ఎల్. కృష్ణానంద మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే ప్రతి మార్పుకూ శాస్త్రమే పునాది. పరిశీలన, పరిశోధనలతో వస్తువులను అర్థం చేసుకోవడమే శాస్త్రం. శాస్త్రజ్ఞానంతోనే సాంకేతికత పుట్టుకొస్తుంది. దేశ అభివృద్ధిలో అంతరిక్ష పరిశోధన ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కిట్స్ వరంగల్ డా. డి. ప్రభాకరాచారి మాట్లాడుతూ స్వదేశీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలే భారత పురోగతికి మార్గం చూపుతాయని తెలిపారు. మూఢనమ్మకాలను పోగొట్టాలంటే శాస్త్రీయ దృక్పథం అవసరమని, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలను అంగీకరించి అమలు చేయాలని పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండల విద్యాధికారి ఏ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి శాస్త్రం-సాంకేతికతల సమన్వయం ఎంతో అవసరం. ఆరోగ్యం, స్వీయ అభివృద్ధికి సుస్థిర ఆచరణలు అనుసరించాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జేవివి మండల అధ్యక్షులు డా. ఎం. సరంగపాణి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకు ప్రాధాన్యమివ్వాలని, మొబైల్ వినియోగాన్ని తగ్గించి విజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని సూచించారు. జేవివి కార్యదర్శులు, నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి నాయకులు, ఈవెంట్ కోఆర్డినేటర్ శ్రీన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్‌కు నివాళులు అర్పించిన డాక్టర్ కాళీ ప్రసాద్

**నడికూడ,నవంబర్ 21, (ప్రజా జ్యోతి):**



నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన ప్రొఫెసర్ డా. తాళ్ల పెల్లి మొగిలి ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించగా శుక్రవారం వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, మాజీ మండల అధ్యక్షులు గోగుల రాజు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధీర్, స్కై విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్, బండి యాదగిరి, కొడపాక కుమారస్వామి, తోట రాజయ్య, కందికొండ ధనంజయ్,కొత్తపల్లి ప్రశాంత్, బండ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల, నవంబర్ 21,(ప్రజా జ్యోతి):**



శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల %డ% నడికూడా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల 64వేల 80రూ విలువగల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు మరియు 27 మంది లబ్ధిదారులకు 6 లక్షల 78500రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి %డ% షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్21** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జయశంకర్ జిల్లా గణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఇచ్చిన బీసీ డీ నుండి బీసీఏకి వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు అధిక సంఖ్యలో అవకాశాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. చేప పిల్లల పంపిణీ 100% సబ్సిడీ తో అందిస్తున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ 50% మాత్రమే చాప పిల్లల పంపిణీ జరిగిందని ఇంకా మొత్తం 100% పిల్లలు మత్స్యకారులకు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చాడ కృష్ణస్వామి మత్స్యశాఖ గణపురం డైరెక్టర్ గూళ్ళ రాజకుమార్ ఆకుల తిరుపతి బోళ్ల బాలకృష్ణ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్,పల్లెబోయిన రవీందర్ బోళ్ళ గణేష్ జనగాం రమేష్ తేలు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడియేషన్ కార్డు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

**జిల్లా అడిషనల్ కలెక్టరు కు వినతి పత్రం ఇచ్చిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి.రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టిబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని



జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమని ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించి జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దామర రాజేందర్, కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ

**జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన ఆర్మీ అధికారులు**

**హనుమకొండ నవంబర్ 21 (ప్రజాజ్యోతి)** హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పది రోజులపాటు నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. డిడిజి( స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై, డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో పది రోజులపాటు రాష్ట్రంలోని 33 జిల్లాలకు అభ్యర్థులు ఆర్మీ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగా హనుమకొండ జేఎన్ఎస్ లో రన్నింగ్, ఫిజికల్ ఫిట్ నెస్, మెడికల్ టెస్టులను నిర్వహించారు. ఆర్మీ అధికారులు చేపట్టిన



ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల జేఎన్ఎస్ లో వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటు నందించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కల్నల్ సునీల్ యాదవ్, మేజర్ ప్రకాష్ చంద్ర రాయ్ ప్రకాష్, ఇతర అధికారులు కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కు ఆర్మీ అధికారులు జ్ఞాపికను అందజేశారు.

# ఐకెపి సెంటర్‌లో కనీస సౌకర్యాలు,కరెంట్ లేక అనేక అవస్థలు పడు తున్న రైతులు

**పట్టించుకోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరియు సంబంధిత అధికారులు**

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు**



**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 21** జఫర్గఢ్ మండలం కూనూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు రైతులతో అక్కడ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని,అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రతి పైసా నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని,హమాలీల కూలి డబ్బులు,సంచులు,వడ్లు ఆరబెట్టడానికి,కప్పడానికి టర్పాలిన్ కవర్లు,మెషినరీ,కరెంట్ ఇతర సదుపాయాలకు నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ,ఇక్కడ అధికారులు కనీసం కరెంట్ సౌకర్యం కూడా కల్పించలేదని,చీకట్లోనే రైతులు తమ పనులు చేసుకుంటున్నారని,మధ్యాహ్నం కనీసం టెంట్ కూడా వేయడం లేదని,తాగునీటి సౌకర్యం కూడా లేదని,ధాన్యం కప్పడానికి,ఆరబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం,ఇక్కడ అధికారులు కనీసం పరదాలు కూడా ఇవ్వడంలేదని,రైతులు పరదాలు కిరాయికి తెచ్చుకోవడం బాధాకరమని,రైతులను ఇలా ఇబ్బందులు పెట్టడం మంచిది కాదని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సారయ్య,బూత్ అధ్యక్షులు తీగారపు బుచ్చయ్య, సీనియర్ నాయకులు కుక్కల కొమురయ్య – గడ్డం వెంకటేశ్వర్లు – సాకినాల కొంరెల్లి – ముచ్చ యాదవ రెడ్డి – బిళ్ళ యాదగిరి – ఇల్లందుల యాకయ్య – ఇల్లందుల ఎల్లయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**చెన్నారావుపేట నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**



మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్ తండ్రి జక్కు కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి చిత్రపటానికి బిఆర్ఎస్ మండల నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య, మండల నాయకులు బోడ బద్దు నాయక్, మండల ఎన్నికల కమిటీ సభ్యులు జునూతల మహేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ, మండల ఉపాధ్యక్షులు బానోతు గణేష్, కుసుమ నరేందర్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ కుమార్, మాజీ సర్పంచ్లు కుండె మల్లయ్య, బాదావత్ వీరన్న, హంస విజయరామరాజు, అంద్ర బాలజోజి, మాజీ ఎంపిటిసి పరకాల రాజన్న, మండల నాయకులు కదారి సాయిలు, ములుక సాంబయ్య కవి, ఎదురబోయిన సాంబయ్య, భూక్య కిషన్, మూడు రమేష్, బానోత్ హరి కిషన్ నాయక్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, గుర్రం రవి, ఎదురబోయిన నరసింహస్వామి, బషీర్ భాషబోయిన రామలింగం, దేవా, రవి, సంపత్, యాకు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు. గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి అండర్ 17 ఖోఖో పోటీలకు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థి స్పందన

**చెన్నారావుపేట నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**




ఉమ్మడి వరంగల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 17 విభాగం ఖోఖో పోటీలలో వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి పప్పు స్పందన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైంది. ఈనెల 18వ తేదిన ప్రాక్టీసింగ్ హై స్కూల్ హనుమకొండ నందు సెలక్షన్స్ జరిగాయి. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు యాదాద్రి జిల్లా జడ్పిహెచ్ఎస్ పంతంగి నందు 23 నుంచి 26 వరకు జరుగుతాయని వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన పప్పు స్పందన మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, ఉపాధ్యాయులు సునీత, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# ట్రై సిటీ ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ మారథాన్‌ను విజయవంతం చేయాలి

**- నవంబర్ 23న వరంగల్ తొలిసారి మారథాన్ - మారథాన్ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా పేరొందిన వరంగల్ మహా నగరంలో ఈ నెల 23 వ తేదీన కాళోజీ కళాక్షేత్రం నుంచి నిర్వహించే హాఫ్ మారథాన్ విజయవంతం చేయాలని శుక్రవారం రోజు హనుమకొండ హరిత కాకతీయ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన విష్ణు వర్ధన్ రెడ్డి ,మారథాన్ సభ్యులు.క్రెడాయ్ వరంగల్ వారి సౌజన్యంతో తెలంగాణ రన్నర్స్, వరంగల్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే హాఫ్ మారథాన్ కార్యక్రమం గతంలో ఎప్పుడు జరగలేదని చరిత్రగా విశిష్ట వారసత్వ సంపద కలిగిన మహా నగరంలో ఈ మారథాన్ ద్వారా మరింత ప్రాచుర్యం పొందవచ్చని అన్నారు. మొత్తం మూడు విభాగాలుగా మారథాన్ నిర్వహిస్తున్నామని 1.5 కిలోమీటర్లు, 2.10కిలోమీటర్లు 3. 21.100 కిలోమీటర్లుగా విభజించి ప్రథమ ,ద్వితీయ ,తృతీయ బహుమతులుగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మారథాన్ లో జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్, మునిసిపల్ కమిషనర్, ఎన్పీడీసీఎల్ చైర్మన్ ఇతర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు.గతంలో రాష్ట్రంలో కామారెడ్డి, సిద్దిపేట, కరీంనగర జిల్లాలలో నిర్వహించిన క్రమంలో మన నగరంలో మొదటిసారి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతియేటా నిర్వహించాలని నిర్ణయించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఈ మారథాన్ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ మారథాన్ లో వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.మారథాన్ లో పాల్గొనే వారికి చీప్ ఏర్పాటు చేసిన దాని ద్వారా వారి రన్ టైమ్ గుర్తించడం జరుగుతుందన్నారు. మంచి వాతారణంలో ఈ మారథాన్ నిర్వహించేలా అన్నివిధాలా సౌకర్యాలు ఏర్పాటు చేశామని వెల్లండించారు.మారథాన్ నిర్వహణలో ఇప్పటికే జిల్లా అధికార యంత్రంగా మొత్తం సహకరిస్తున్నారని వెల్లండించారు. ఇప్పటి వరకు 2600 మంది సభ్యులు ఈ మారథాన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.కాళోజీ కళాక్షేత్రం నుంచి ఫారెస్ట్ ఆఫీస్,ఫాతిమా జంక్షన్,వడ్డేపల్లి,కాకతీయ యూనివర్సిటీ మీదుగా మళ్లీ కాళోజీ వరకు ఉంటుందని తెలిపారు.మీడియా సమావేశ అనంతరం మారథాన్ పోస్టర్ మరియు టీ షర్ట్ ఆవిష్కరించారు. సమావేశంలో మారథాన్ రన్నర్స్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ సుధాకర్ ,ఉదయ్ రెడ్డి, రవి, చరణ్, సరస్వతి మరియు తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక మైత్రితో బీజేపీ మోడీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఓడించాలి

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు**

**వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ అందిస్తున్న నాయకులు**

**నవంబర్ 26న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా**

**అక్స్,సీఐ టి యు.ఎ ఎ టి డబ్ల్యూ జిల్లా కమిటీలు పిలుపు**



**ప్రజాజ్యోతి జఫర్ గడ్ నవంబర్ 21**

జనగామ:తెలంగాణ రైతు సంఘం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోత్కనూరి ఉపేందర్ అధ్యక్షత వహించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ దేశంలో కార్మిక కర్షక మైత్రితో కేంద్రంలోని బీజేపీ మోడీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఓడించాల్సిన అవసరం ఉందని దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదని కార్మిక కర్షక వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని నవంబర్ 26వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 9.12, 2021న రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలి. కనీస మద్దతు ధరల చట్టం (సి2o50) కొనుగోలుకు గ్యారెంటీ చేస్తూ చేయాలి. వెంటనే ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోని అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి. వరి సేకరణపై తేమ పరిమితిని 17 శాతం నుండి 22శాతానికి పెంచాలి. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలి. మైక్రో ఫైనాన్స్ దోపిడీని నియంత్రించాలి. వడ్డీ రేటును నియంత్రించాలి. పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన నోటిఫికేషన్ ను ఉపసంహరించాలి.ఇండో-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి. రైతులు, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. భారతదేశంలో సాధారణ పంటల సమయంలో పంట ధరలను తగ్గించే అన్ని వ్యవసాయ పంటల దిగుమతులను నిషేధించాలి.తీవ్రమైన వరదలు, ప్రకృతి వైపరీత్యాలను జాతీయ విపత్తులుగా ప్రకటించాలి. వరద పరిస్థితికి కారణాలు, పర్యావరణ ప్రభావ అధ్యయనం లేకుండా సున్నితమైన హిమాలయ ప్రాంతాలలో సహజ వనరులను కార్పొరేట్లు స్వాధీనం చేసుకోవడం వల్ల కలిగే ప్రభావంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి. పంజాబ్లో మరణించిన కుటుంబాలకు జీవనోపాధికి, బాధితుల సామాజిక, ఆర్థిక జీవితాన్ని పునర్నిర్మించడానికి రూ.25,000 కోట్లతో సహా అన్ని విపత్తు ప్రభావిత రాష్ట్రాలకు రూ.1 లక్ష కోట్ల పరిహారం ఇవ్వాలి. కనీస వేతనాల హక్కును రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు మంగ బీరయ్య రమావత్ మీట్యా నాయక్ తాండ్ర ఆనందం గురజాల లక్ష్మీనరసింహారెడ్డి బైరగోని మల్లేష్ కర్రె సత్తయ్య, బోడ రాములు బొట్టు సూరి హల్ల్య సిద్ధమ పాలమాకుల పాలమాకుల ఎల్లేష్పాలముకుల అపర్ణ. పాలమాకుల నరేందర్ గంపల బాబు పాలమాకుల మానిక యాదగిరి పోలబోయిన కనుకయ్య పోలబోయిన రాములు చీటూరి భవాని పాలమాకుల చంద్రకళ పాలమాకుల. నమేష్ పాలమాకులా. నర్సింహులు మానిక పరమేష్ చీటూరి కవిత పాలమాకుల సాహితి పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు నిల్వ రైతందానికి శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే మామిడాల అశ్వస్విని రెడ్డి**



**పాలకుర్తి నవంబరు 21ప్రజాజ్యోతి**

భూగర్భ జలాల నిలువ రైతాంగానికి శాశ్వత పరిష్కారమని శుక్రవారం మండలంలోని వాల్మీడీ, ముత్తారం, నర్సింగాపురం సాగునీటి వనరుల అభివృద్ధి కి 25 కోట్ల తో చెక్‌డ్యాం నిర్మాణాలకు శుక్రవారం శంకుస్థాపన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం వ్యవసాయం ఆధారిత ప్రాంతం మని ప్రతి గ్రామానికి నిల్వనీటి సౌకర్యాలు, సాగునీటి భద్రత అత్యవసరమన్నారు. వాల్మీడి, ముత్తారం, నర్సింగాపురం గ్రామాల్లో చేపట్టనున్న ఈ చెక్‌డ్యాం పనులు పూర్తయ్యాక వేల ఎకరాలకు జీవదాయిని అవుతాయని, రైతుల కలలు నిజమవుతాయన్నారు.ప్రతి బీడు నేలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేయడం ప్రభుత్వ ధ్యేయమన్నారు.నిర్మాణ పనులు నాణ్యతతో, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలానికి ముందు ముఖ్యమైన దశలను ముగించాలంటూ చెక్‌డ్యాం ప్రాంతాల్లో చెట్లు నాటడం, పక్క ప్రాంతాలను అభివృద్ధి చేయడం వంటి చర్యలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కాఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత



**వాజేడు, నవంబర్ 21,(ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని మారుమూల ప్రాంతమైన కడేకల్ గ్రామంలో కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 139 మంది వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు 10 కేజీల బియ్యం, కేజీ పంచాదార, కేజీ నూనె, పప్పు, దుప్పట్లు, బరకం వంటి 3 వేల రూపాయల విలువచేసే సామాగ్రిలను పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్, డాన్బోస్కో రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్, కాఫేడ్ సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు ల చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కాఫేడ్ సంస్థ చేసే సేవలను కొనియాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థను ఇంకా ఎన్నో సేవలు అందించాలని కోరారు. అనంతరం కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆచార సాంప్రదాయాలు మరిచి పోతున్నారని, మన ఆచారాలను కాపాడుకోవాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఉపయోగపడే వివిధ పథకాలు, అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని, అలాగే బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా చెయ్యాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, గొంది హనుమంత్, వెంకటాపురం, వాజేడు మండలాల యానిమేటర్స్ ప్రశాంత్, నరేష్, భాస్కర్, ఇందిర, సుజల, పద్మ, రమాదేవి, స్వరూప, ప్రసాద్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.